క్లుప్తంగా

తైక్వాండోపై అవగాహన అవసరం

కొల్లాపూర్: విద్యార్థులకు ఆత్మరక్షణ కోసం తైక్వాండోలో శిక్షణ అవసరమని తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీహరి పేర్కొన్నారు. ఆదివారం కొల్లాపూర్ పట్టణంలో వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులకు తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టులు నిర్వహించారు. విభాగాల వారీగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో తైక్వాండో మాస్టర్లు శరబందరాజు, భాస్కర్‌యాదవ్, ఉపేందర్, శివకుమార్, మల్లేష్, రవీందర్ తదితరులు ఉన్నారు.

బీజేపీతోనే పేదల సంక్షేమం



లింగాల: బీజేపీతోనే పేదల సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు మంగ్యానాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు గువ్వని నవీన్ అధ్యక్షతన 'రచ్చబండ' నిర్వహించారు. ఈ సందర్భంగా మంగ్యానాయక్ మాట్లాడుతూ ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ 11 సంవత్సరాల కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ప్రజల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సైదులు, జిల్లా నాయకులు బండారి రామచంద్రయ్య, చారి, సాయిసాగర్, రవి, మహేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏకలవ్యుడి జయంతి



తెలకపల్లి: మండల కేంద్రంలోని కాంప్లెక్స్ వద్ద ఆదివారం ఆదివాసి ఏకలవ్యుడి జయంతిని నిర్వహించారు. ఏకలవ్యుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదివాసిల కోసం ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఆదివాసిలు, ఎరుకలు ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. వెంకటయ్య, బాలస్వామి, వలికి వెంకటయ్య, మల్లేష్, రమేష్, మల్లేష్, నిరంజన్, చంద్రశేఖర్, బాలస్వామి, రాజు, కృష్ణయ్య, నాగరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దాడిచేసిన వ్యక్తిపై కేసు నమోదు

వెల్దండ: మండలంలోని రాచూర్ గ్రామానికి చెందిన మాద్గుల సదుమంతు ఆదివారం తెల్లవారు జామున కృష్ణాజిల్లా విజయవాడకు చెందిన చిలకమర్తి బాలసుబ్రమన్యంపై కత్తితో దాడిచేసి గాయపర్చాడు. బాధితుడి పిర్యాదు మేరకు సదుమంతుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కురుమూర్తి పేర్కొన్నారు. సదుమంతుతో గాంధీ ఆస్పత్రిలో కేర్ టేకర్ పనిచేస్తున్న బాలసుబ్రమన్యం కొంతకాలంగా పరిచయం ఏర్పడింది. శనివారం రాత్రి బాలసుబ్రమన్యం రాచూర్‌కు వచ్చాడు. ఇద్దరు కలిసి భోజనం చేసి నిద్రించారు. ఆదివారం తెల్లవారు జామున తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని అనుమానంతో బాలసుబ్రమన్యాన్ని సదుమంతు కత్తితో పొడిచాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన బాలసుబ్రమన్యంను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

చిన్న జంగిరెడ్డి మరణం పార్టీకి తీరని లోటు

ఉప్పునుంతల: సేవా తత్పరుడు, స్నేహశీలి కొత్త చిన్న జంగిరెడ్డి అకాల మరణం గ్రామానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అనారోగ్యంతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొత్త చిన్న జంగిరెడ్డి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

వసతి గృహాల్లో స్వచ్ఛభారత్

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని పలు వసతి గృహాలో జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఆదివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నగర కార్యదర్శి వంశీ మాట్లాడుతూ ఏబీవీపీ ఆవిర్భావించి 76 సంవత్సరాలు పూర్తయ్యిందన్నారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నతస్థానంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హరికృష్ణ, దేవ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి



తాడూరు మండలం సిర్సవాడలో..



ఉమామహేశ్వర క్షేత్రంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం తొలి ఏకాదశి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. కొందరు ఉపవాస దీక్షలు చేపట్టారు.

■ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో హౌజింగ్‌బోర్డుకాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవాలయం, రాంనగర్ సీతారామస్వామి దేవాలయం, పాత మార్కెట్ యార్డు శివాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. వివిధ ఆలయాల్లో విష్ణుపారాయణం నిర్వహించారు.

■ కల్వకుర్తి పట్టణంలోని లక్ష్మీపద్మావతి సహిత వేంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వేకువ జాము నుంచే భక్తులు బారులు తీరారు. భగవద్గీత పారాయణం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ కల్వ మనోహర్ ఏర్పాట్లు చేశారు.

■ అచ్చంపేటలోని శ్రీశైలం ఉత్తర ముఖ ద్వారమైన ఉమామహేశ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ అనురాధ దంపతులు పూజలు, అభిషేకాలు జరిపారు. ఉమామహేశ్వర క్షేత్రంలో భక్తులు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించారు.

■ .కొల్లాపూర్ మండలంలోని సోమశిలలో వెలసిన సోమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అంతకు ముందు కృష్ణానది బ్యాక్ వాటర్‌లో భక్తులు, ప్రజలు పుణ్య స్నానాలు ఆచరించారు. టూరిజం శాఖ అధికారులు నదిలో ప్రయాణం చేయడానికి స్పీడు బోట్లు ఏర్పాటు చేశారు. కొల్లాపూర్ ఆర్టీసి అధికారులు సోమశిల గ్రామానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.

■ బిజినేపల్లి మండలంలోని పాలెం వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు సామూహిక వ్రతాలు నిర్వహించారు. శ్రీవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సత్యనారాయణస్వామి వారి వ్రతాన్ని ఆచరించారు. అర్చకులు జయంత్, చక్రపాణి, పురుషోత్తం, శివకుమార్, బాబయ్య, భక్తులు పాల్గొన్నారు.

■ లింగాల మండల కేంద్రంలోని రామాలయంలో, మండల పరిధిలోని కోమటికుంట ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఉపవాస దీక్ష చేపట్టి భక్తులు ఆయా ఆలయాలలో జాగరణ నిర్వహించారు. అంబట్‌పల్లి, దారారం, బాకారం, శాయిన్‌పేట తదితర గ్రామాలలో ఆలయాలు భక్తులతో సందడిగా కనిపించాయి.



కొల్లాపూర్ సోమేశ్వరాలయంలో..

■ తెలకపల్లిలో ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భక్తిగీతాలు ఆలపించారు.



లొద్ది మల్లయ్య క్షేత్రంలో

■ పెంట్లవెల్లి మండలంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం, జటప్రోల్ గ్రామాల్లో తొలి ఏకాదశి సందర్భంగా మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. గంగమ్మకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

■ వెల్దండ, గుండాల హన్‌మాన్ దేవాలయాల్లో భక్తులు వ్రతాలను ఆచరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.



చారకొండ మండలం సిర్సనగండ్లలో..

■ చారకొండ మండల సిర్సనగండ్ల సీతారామచంద్రాస్వామి ఆలయంలో స్వామివారికి అలంకరణ, సుప్రభాతం, పంచామృత, అభిషేకం నిర్వహించారు. శివాలయంలో పరమేశ్వరుడికి ఏకాదశి రుద్రాభిషేకాలు లక్ష బిల్వార్చన, అఖండ భజన కార్యక్రమాలు చేపట్టారు. సాముహిక వ్రతాలు ఆచరించారు. ఆలయ చైర్మన్ ఢేరం రామశర్మ, ఈఓ ఆంజనేయులు మేనేజర్ నిరంజన్, అర్చకులు మురళీధర్ శర్మ, లక్ష్మణ శర్మ, అనంతరామ శర్మ, సీతారామశర్మ, భక్తులు పాల్గొన్నారు.

■ తాడూరు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో తొలి ఏకాదశి పర్వదినాన్ని నిర్వహించారు. సిర్సవాడలో లక్ష్మీనర్సిహస్వామికి పూజలు చేశారు.

■ తిమ్మాజిపేట మండలంలోని అప్పాజిపల్లి గుట్టపై స్వయంభూగా వెలసిన లక్ష్మీనర్సింహ స్వామిని ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు.

■ మన్ననూర్ నల్లమల పులుల రక్షిత అభయారణ్యంలో కొలువైన లొద్ది మల్లయ్య క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.



పెంట్లవెల్లి మండలం మంచాలకట్టలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు



పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం కొలువుదీరిన పీర్లు



పెద్దకొత్తపల్లి మండలం చంద్రబండతండాలో..

ఘనంగా మొహర్రం

■ సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం మొహర్రం వేడుకలు నిర్వహించారు. గ్రామాలలో పీర్లను ప్రధాల వీధుల గుండా ఊరేగించారు. పీర్లకు దట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

■ తిమ్మాజిపేటలో హుసేనీ ఆలం పీర్లను ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి దర్శించుకున్నారు. ఎమ్మెల్యేతోపాటు, శ్రీనివాస్‌బహదూర్ దట్టీలు ఊరేగింపుగా తీసుకొచ్చి దర్గా వద్ద పీర్లకు సమర్పించారు. పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

■ తెలకపల్లి మండల కేంద్రంలో పీర్ల చావిడీలో కొలువుదీరిన పీర్లను ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ మొహర్రం అని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రభుత్వం అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఆయన వెంట సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, శివ, బాలస్వామి, లక్ష్మన్, రాముడు పాల్గొన్నారు.

■ తిమ్మాజిపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో పీర్లను ప్రత్యేకంగా అలంకరించారు. పీర్ల చావిడీ ఎదుట యువకులు అలయ్ బలయ్ ఆడారు. మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ వేశారు. డప్పుల దరువులకు అనుగుణంగా యువకులు నృత్యాలు చేశారు. తిమ్మాజిపేటలో హుసేనిఅలం దర్గా వద్ద ప్రతిష్ఠించిన పీర్లను జడ్చర్ల, మహబూబ్‌నగర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి ఫతేహా, కందూర్‌లు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు పీర్లను దర్శించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నారు.

■ తాడూరు మండలంలోని ఆయా గ్రామాల్లో మొహర్రం సందర్భంగా భక్తులు పీర్లను పూలతో అలంకరించారు. వీధుల గుండా ఊరేగించారు. గ్రామస్తులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.



తెలకపల్లిలో పీర్లను దర్శించుకున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

■ పెద్దకొత్తపల్లి మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో మొహర్రం పండుగను నిర్వహించారు. పీర్లు ఊరేగించారు. మారెడుమాను దిన్నె గ్రామంలో మాజీ జెడ్పీటీసీ మేకల గౌరవమ్మ, చంద్రబండతండాలో మాజీ సర్పంచ్ రాంలాల్ పీర్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

■ పెంట్లవెల్లి, మంచాలకట్ట, మల్లేశ్వరం, జటప్రోల్, గోపులాపూర్ గ్రామాల్లో భక్తులు పీర్లకు దట్టీలు సమర్పించారు. గోపులాపూర్‌లో నిమజ్జన వేడుకలను నిర్వహిస్తున్నారు. పీర్ల దగ్గర మహిళలు బొడ్డెమ్మలు, పాటలు పాడారు. యువకులు అలయ్ బలయ్ ఆడారు.

■ లింగాల మండల కేంద్రంలోని సంతబజారులో ముస్లింలు బెల్లం పానకాన్ని పంపిణీ చేశారు. షమీ, సాధిక్, ముక్తార్, జబ్బార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

■ చారకొండ మండలంలోని జూపల్లిలో పీర్ల చావిడి వద్ద భక్తుల సందడి నెలకొంది. నిప్పుల గుండం చుట్టూ అలయ్ బలయ్ ఆడారు. హస్సేన్, హిమాబీకాసిం, లాల్‌సవారిలను కొలుస్తు వారి త్యాగాలను స్మరించుకున్నారు. పీర్లను డప్పు చప్పుళ్లతో వీధుల గుండా ఊరేగింపుగా నిర్వహించారు. పీర్లకు ఊదు, బెల్లం కుడకలు, దట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కుద్దుస్, జమీర్, అహ్మద్, సవారి అక్కిసాయిలు, వెంకటయ్య గౌడ్, శశాంక్, శ్రీను, ముస్తాఫా ముజ్జు, వెంకటయ్య యాదవ్, బాల్‌రాజు, లింగయ్య గౌడ్, రామస్వామి, సిరాజ్, అక్రం, షబీర్, అజీమ్, కమాలోద్దిన్, బిక్కన్ యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



లింగాలలో బెల్లం పానకం పంపిణీ



చారకొండ మండలం జూపల్లిలో



తిమ్మాజిపేటలో పీర్లను దర్శించుకుంటున్న భక్తులు

రేపు జిల్లా మహాసభలు

నాగర్‌కర్నూల్ రూరల్: పట్టణంలో శ్రీపురం రోడ్డులోని రూబీ గార్డెన్‌లో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా 4వ మహాసభలను ఈ నెల 8న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తునట్లు జిల్లా కన్వీనర్ గోలి సుదర్శన్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల రాజేష్‌రెడ్డిలు హాజరవుతారని తెలిపారు. జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఎస్‌ఐకి సన్మానం

మన్ననూర్: అమ్రాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గిరి మనోహర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్ననూర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆదివారం సన్మానం చేశారు. కార్యక్రమంలో నాయకులు హన్మంత్‌రెడ్డి, రహీం, వెంకటరమణ, సత్యనారాయణ, శివాజీ, రాజారాం, శంకరయ్య, సైదులు, హరి, తుల్యా, తిరుపతి, బాలు, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

పాన్‌గల్: మండలంలోని మాందాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరికి సీఎంఆర్‌ఎఫ్, ఒక్కరికి ఎల్‌ఓసీ మంజూరైన చెక్కులను ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్‌సాగర్, మాజీ సర్పంచ్‌లు కృష్ణయ్యసాగర్, జయరాములుసాగర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన సాయికిరణ్‌కు రూ.46వేలు, నరేష్‌కు రూ.21,500, కలమ్మకు రూ.75వేలు ఎల్‌ఓసీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రమేశ్, శ్యామ్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, హేమవర్ధన్, కుర్మయ్య, లలితమ్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్వకుర్తి రూరల్: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహిస్తున్న కారణంగా సోమవారం పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాసులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని మార్చాలా, కురుమిద్ద, కొట్రతోపాటు పట్టణంలో నూతన ఫీడర్ పరిధిలో ఉన్న హనుమాన్ నగర్, వాసవీ నగర్, విద్యానగర్ లో కొంత భాగం సిలార్‌పల్లిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఏఏ శ్రీనివాస్ కోరారు.

సమ్మెకు సంపూర్ణ మద్దతు



కల్వకుర్తి రూరల్: ఈ నెల 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు అన్నారు. ఆదివారం పట్టణంలోని సీబీటీయూ భవనంలో ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల శ్రమశక్తిని కార్పొరేట్లకు అధిక లాభాలు వచ్చే విధంగా కేంద్రం వ్యవహరిస్తూ నాలుగు లేబర్ కోడులు తెచ్చిందన్నారు. అశోక్, కురుమయ్య, రవి, రాములు, జగన్, చంద్రయ్య పాల్గొన్నారు.

ఐక్యతా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

కల్వకుర్తి రూరల్: ఐక్యతా ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మానవతా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమ్య అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహిస్తున్న కంటి చికిత్స శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు. వేల సంఖ్యలో పేద మధ్యతరగతి ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్స, కంటి అద్దాలు అందించడం గొప్పవిషయమన్నారు. ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తోడ్పాటు మరచిపోలేమన్నారు. అనంతరం పలువురికి కంటి అద్దాలను అందజేశారు. 600 మంది హాజరుకాగా 440 మందికి పరీక్షలు చేశారు. 28 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. 263 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సందీప్, ప్రవీణ్‌తో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, జైపాల్‌రెడ్డి, యూసుఫ్, రఘు, గణేష్, భాస్కర్, కల్యాణ్ తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.



అద్దాలు పంపిణీ చేస్తున్న డాక్టర్ రమ్య

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

పెద్దకొత్తపల్లి: మండలంలోని మరికల్‌లో త్రైత సిద్ధాంత భగవద్గీతపై త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక కమిటీ సభ్యులు సాయిశంకర్ శ్రేష్ఠ ఆదివారం ప్రచారం నిర్వహించారు. జగద్గురువు శ్రీకృష్ణుడు ఒక్కడేనన్నారు. 10న గురుపూజా ఉత్సవం సందర్భంగా భగవాన్ శ్రీకృష్ణుడిని ఆరాధించాలన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రభోద సమితి సభ్యులు మనోహర్ శ్రేష్ఠ, వరణ్ శ్రేష్ఠ, ఆత్మారామ్, శ్రీధర్‌రావు , డా.బాలస్వామి, రమాదేవి, శిరీష, స్వప్న, గీతా పాల్గొన్నారు

కొనసాగుతున్న దీక్షలు

కొల్లాపూర్: పట్టణంలో ఇళ్ల స్థలాల సాధన కోసం టీయూడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు చేపట్టిన రిలేనిరాహార దీక్షలు ఆదివారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. శిబిరానికి ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య, ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల దీక్షలపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దీక్షల్లో రాంచందర్, జలకం మద్దిలేటి, ఎస్‌పీ మల్లికార్జున్, కురుమయ్య, సీపీ నాయుడు, తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం



వెల్దండ: మండలంలోని తిమ్మినోనిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లయ్య ఆలయ నిర్మాణానికి ఆదివారం కాంగ్రెస్ నాయకులు హరికిషన్ నాయక్, మాజీ సర్పంచ్ రామచెంద్రారెడ్డిలు రూ.50,116 వేలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తిమ్మినోనిపల్లి, రాచూర్ తండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, యాదరెడ్డి, రమేష్‌రెడ్డి, శివరాజ్‌గౌడు, శేఖర్‌గౌడు, రవిగౌడు, శ్రీను, శ్రీకాంత్, జగదీష్, హర్ష, కృష్ణ, రామస్వామి, కృష్ణయ్య, బాల్‌రాజ్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

శామాప్రసాద్ ముఖర్జీ జీవితం ఆదర్శం



నివాళులర్పిస్తున్న ప్రమోద్‌కుమార్

కందనూలు: శామాప్రసాద్ ముఖర్జీ జీవితం ఆదర్శమని బీజేపీ పట్టణ అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శామాప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ కలకత్తాలో జన్మించిన ముఖర్జీ తను నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని త్యాగం చేశాడన్నారు. విద్య, రాజకీయ రంగాల్లో తనదైన ముద్రవేశారు. జనసంఘాన్ని ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించాడని గుర్తుచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్‌సభ్యుడు బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఆఫీస్ సెక్రటరీ చందు, పట్టణ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సీనియర్ నాయకులు యాదగిరిరావు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రాంకు ఘన నివాళి

నాగర్‌కర్నూల్ రూరల్: జిల్లా కేంద్రంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం వర్ధంతిని మాదిగ ఉద్యోగుల సమాఖ్య, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. హరిత విప్లవానికి శ్రీకారం చుట్టిన మహనీయుడని కొనియాడారు. కాళ్ల ప్రసాద్, లక్ష్మయ్య, బాలస్వామి, స్వామి, కురుమయ్య, బాలలక్ష్మయ్య, కురుమూర్తి, రామకృష్ణ, పర్వతాలు, భాస్కర్, వెంకటయ్య పాల్గొన్నారు.

జగ్జీవన్‌రాం ఆశయాలు కొనసాగిస్తాం

కొల్లాపూర్: భారత మాజీ ఉప రాష్ట్రపతి బాబూ జగ్జీవన్‌రాం ఆశయాలను కొనసాగిస్తామని న్యాయవాది నిరంజన్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ కొండూరు రాములు అన్నారు. ఆదివారం పట్టణంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జాతి అభ్యున్నతి కోసం జగ్జీవన్‌రామ్ తుదిశ్వాస విడిచే వరకు కృషిచేశారని వివరించారు. ఆయన జీవితం స్పూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో నాయకులు సంకటి కురుమయ్య, శీలం వెంకటేష్, నర్సింహ, చందన్‌గౌడ్ ఉన్నారు.

కోడేరు: మండల కేంద్రంతో పాటు జనుంపల్లి తదితర గ్రామాల్లో బాబు జగ్జీవన్‌రాం 39వ వర్ధంతి వేడుకలను బస్టాండ్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత సంఘం నాయకులు నాగశేషి, తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



కొల్లాపూర్‌లో..

కరాటే విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ



సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి

వెల్దండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కుంగ్ ఫూ ట్రైనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఆదివారం శిక్షణ పూర్తి కావడంతో 20 మంది కరాటే విద్యార్థులకు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కరాటేతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు కనకం యాదవ్, చందు మాస్టర్ తదితరులు ఉన్నారు.